## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:179 | గురువారం జనవరి 22, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దావోస్‌లో లైఫ్ సైన్సెస్ పాలసీని విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

### టాటా గ్రూప్ ఛైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. స్టేడియాల అభివృద్ధిపై ఆసక్తి

దావోస్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు.
హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది.



దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ పాలసీని విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఈ పాలసీని ఆవిష్కరించారు. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా ఈ పాలసీని విడుదల చేశారు. ఈ రంగంలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళిక రూపొందించింది. ఉత్తమ పరిశోధనాభివృద్ధి, అధునాతన బయోలాజిక్స్‌కు ప్రాధాన్యం ఇవ్వనుంది. థెరపీలతో పాటు పర్యావరణహిత ఉత్పత్తులే ప్రాధాన్యంగా పాలసీని రూపొందించింది.

## అంతరిక్షం నుంచి చూస్తే..

### ఆ గొడవలు చాలా 'సిల్లీ' : సునీతా విలియమ్స్

- దృక్పథంలో మార్పు: అంతరిక్ష ప్రయాణం తన జీవితం పట్ల ఉన్న ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చివేసిందని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు.
- విభేదాలు 'సిల్లీ': అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు మనుషుల మధ్య ఉండే గొడవలు, విభేదాలు చాలా చిన్నవిగా (సిల్లీగా) అనిపిస్తాయని ఆమె చెప్పారు.
- భూమి అంతా ఒక్కటే: మొదట తన మూలాలున్న భారత్, స్లోవేనియా వంటి ప్రాంతాల కోసం వెతికినా.. చివరికి భూమి అంతా ఒకటేనని, మనమంతా కలిసి మెలిసి ఉండాలని అర్థమైందని వివరించారు.



2లో

## మార్కెట్లపై బేర్ పట్టు..

### 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ రాజకీయ భౌగోళిక అనిశ్చితుల నేపథ్యంలో సూచీలు భారీగా పతనమవుతున్నాయి. ఉదయం 11.05 గంటల సమయంలో సెన్సెక్స్ 886 పాయింట్ల నష్టంతో 81,295 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లు క్షీణించి, 24,981 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్ ఒక దశలో 1000 పాయింట్లు కోల్పోయింది.
మార్కెట్ పతనానికి కారణాలు..
అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది.

పేజి 2లో

## ఏపీ మద్యం కేసు.. ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ



2లో

## ప్రపంచ ఆర్థిక సదస్సు..

### సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి



హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి తో కలిసి ప్రముఖ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం.. సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీంతో ఆయన హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను చిరంజీవి వీక్షించారు.

పేజి 2లో

## అభివృద్ధి అంటే భవనాల నిర్మాణమే కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు: భట్టి విక్రమార్క

ధర్మపురి గ్రామీణం: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

పేజి 2లో



## జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న స్పష్టమైన నిర్ణయం: పొన్నం ప్రభాకర్



2లో

- నిర్ణయ గడువు: జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10వ తేదీన ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి తెలిపారు.
- కొత్త నిర్మాణం: పరిపాలన సౌలభ్యం కోసం నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లుగా విభజించారు.
- పాలకవర్గ గడువు: ప్రస్తుత జీహెచ్‌ఎంసీ పాలకవర్గం గడువు ఫిబ్రవరి 10తో ముగియనుంది.

## తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

హైదరాబాద్: తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. రాష్ట్రంలో 47 మందిని బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎస్‌ఈసీ మార్గదర్శకాల మేరకు కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

## చట్టసభలకు రాని సభ్యులకు 'నోవర్క్-నోపే' అమలు చేయాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి: శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. పేజి 2లో

## తిరుమలలో రథసప్తమి..

### శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు!



2లో

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి



దిల్లీ: దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు.

పేజి 2లో

## టీ20 ప్రపంచ కప్.. అది వింత అనుభవం అవుతుంది: రోహిత్ శర్మ

తొలిసారి టీ20 ప్రపంచ కప్‌నకు దూరం కావడంపై భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను

పేజి 2లో



# చెదిరిన కల.ఆగిన వైద్య గుండె. డాక్టర్ రోస్లిన్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 21**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోతల్లిదండ్రుల కలలు కన్నీళ్లుకళ్లముందే కన్న బిడ్డది ఆగిన శ్వాస 27 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ ఓ యువ వైద్యురాలి కన్నుమూత డాక్టర్ అయిన బిడ్డను చూసి మురిసిన మూన్నాళ్ళకే ఆ తల్లిదండ్రుల కలలు ఆవిరై కన్నీళ్లు పెట్టాయి.బిడ్డను డాక్టర్ ను చేయాలని కష్టపడి చదివించారు. మెడికల్ కళాశాలలో ఎండి చదువుతుండగా ఇంతలోనే గుండెపోటుకు గురై 27 రోజులుగా హాస్పిటల్లో మృత్యువుతో పోరాడతూ వారి ముందే తుది శ్వాస విడిచిన విషాదఘటన ఇవాళ చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మోతె ప్రేమ్ కుమార్ యశోద దంపతుల పెద్ద కుమార్తె రోస్లిన్ (27) రష్యలోని ఎంబీబీఎస్ పూర్తిచేసి సిరిసిల్ల ఏరియా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు వైద్యం అందించింది. చదువుతున్న సమయంలోనే రాజన్నపేటకు చెందిన సాయిబాబాతో మతాంతర



ప్రేమ వివాహం చేసుకుంది. అనంతరం ఎండి హైద్రాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో బయోకెమిస్ట్రీ రెండో సంవత్సరం పూర్తి కావస్తుంది. ఇంతలోనే గర్భం దాల్చడంతో వారి ఇంట్లో మురిసిపోయారు.కానీ ఆ మురిపం మూడు నెలలకే మృత్యువు కబలించింది.గత డిసెంబర్ లో జ్వరం రావడంతో ఇంటికి వచ్చి మందులు వాడుతుంది. అదే నెల 24 న ఇంట్లో కుర్చీలో కుసున్నప్పుడే ఒక్కసారిగా ఊపిరి ఆగిపోవడంతో వెంటనే ఇంట్లో వారు సిపిఆర్ చేసి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు.డాక్టర్లు సుమారు 40 నిమిషాల పాటు సిపిఆర్ చేసి శ్వాసను అందించి మెరుగైన వైద్యానికి హైద్రాబాద్ లోని ఓప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి అక్కడ 4 రోజులు చికిత్స అందించారు.సుమారు రూ.7లక్షల వరకు ఖర్చుచేశారు.రికవరి కాకపోవడంతో తిరిగి ఎల్లారెడ్డిపేటకు తీసుకు వచ్చి చికిత్స అందించారు. మళ్లీ హైదరాబాదులోని మరో హాస్పిటల్లో చేర్పించారు. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు పేదలకు వైద్యం అందించాలని తన కూతురు తపన చెదిరిందని గుండెలు అవిసేలా రోదించారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

# కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 21, 2026:**

కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ,



సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యాభ్యాసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరాలను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి



సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న కార్పొరేటర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 22**

కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ జన్మదిన వేడుకలు గాయత్రి నగర్ లోని చంద్ర గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ , ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బాలాజీ నగర్ మాజీ కార్పొరేటర్ బాబురావు హాజరయ్యారు. అలాగే డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.




ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మాట్లాడుతూ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అందరూ తనను ఎంతగానో ఆదరిస్తూ, అండగా నిలుస్తున్నందుకు తాను ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. అలాగే ఎప్పుడూ ప్రజల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తూ, అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, పిల్లి తిరుపతి, జాహేద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# యస్.టి.యు జమ్మికుంట మండల శాఖ 2026-క్యాలెండర్ ఆవిష్కరించిన యం.ఇ.ఓ

- **ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యస్.టి.యు ముందంజ**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 జనవరి**

జమ్మికుంట మండల విద్యాధికారినీ శ్రీమతి యం.హేమలత ఈరోజు బుధవారం రోజున జమ్మికుంట ఎం.ఆర్.సి కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారినీ ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను



పరిష్కరించడంలో యస్.టి.యు ఉపాధ్యాయ సంఘం ముందు ఉందని అభినందించడం జరిగింది. అదేవిధంగా విద్యా పరంగా మరియు క్రీడా విషయాలలో జమ్మికుంట మండలం ముందు ఉండాలని సూచించడం జరిగింది. జమ్మికుంట మండలం యస్. టి.యు అధ్యక్షులు యం.నాగరాజు మాట్లాడుతూ జి.పి.యఫ్ పెండింగ్ బిల్లులను మరియు సి పి ఎస్, డి.ఎ.(కరువు భత్యం) ను వాయిదా పద్ధతిలో కాకుండా ఏక మొత్తంగా సత్వరమే ప్రభుత్వం చెల్లించాలని పెండింగ్ డి.ఎ. లను ప్రకటించాలని "డిమాండు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యం.డి.రజాక్ పాషా, జిల్లా కౌన్సిలర్లు పురుషోత్తం మూర్తి, రాజిరెడ్డి, రఘు, భాస్కర్ రెడ్డి, మండల ఆర్థిక కార్యదర్శి సమ్మయ్య మండల ఉపాధ్యక్షులు రాజు, అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి, కార్యవర్గ సభ్యులు దొంత రవి,వంశీకృష్ణ శైలజ స్వప్న కుమారి, అరుణ బోనాల శ్రీనివాస్, తిరుపతి, అశోక్ కుమార్, సారంగం, వేణుగోపాల్, మహేందర్ , రజిత ,లహరి, సంధ్యారాణి, సంధ్యాకాంతం, రాహుల్,. సుమయిర,. సి.ఆర్.పి. తిరుపతి, రాంబాబు, శ్రీనివాసు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

## ఒకరు మృతి

కుత్బుల్లాపూర్: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించగా.. ఒకరు మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విజయనగర్ కాలనీకి చెందిన సతీశ్‌కుమార్‌కు భార్య ఆమని, కుమారుడు నితీశ్, కుమార్తె శ్రీజావళి ఉన్నారు. కొంతకాలంగా సతీశ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. దీంతో మనస్తాపానికి గురైన సతీశ్ దంపతులు.. రెండ్రోజుల క్రితం పుట్టుకతోనే దివ్యాంగురాలైన కుమార్తె శ్రీజావళి(18)ని చంపేశారు.

# జైపూర్ ఎస్సైగా జి. రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 21:**

జైపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై గా జి. రాజశేఖర్ బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ మాట్లాడుతూ జైపూర్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని, గంజాయి, అక్రమ మద్యం, పేకాట, సంఘ విద్రోహ చర్యలపై ఉక్కు పాదం మోపుతామని, ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి



తీసుకురావాలని, అసాంఘిక కార్యకలాపాల చర్యలపై ప్రజలు పోలీసు వారికి సమాచారం అందించాలని పోలీసులు ఉన్నదే ప్రజల కోసం అని, చట్టం ముందు అందరూ సమానమే అని అన్నారు

# పెద్దవేడు గ్రామంలో అమెజాన్ కంపెనీ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు

**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

**షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా జనసముద్రం న్యూస్ జనవరి 21**

పెద్దవేడు గ్రామంలో అమెజాన్ కంపెనీ వారి సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్‌వాడీ భవనం, ప్రీ-- ప్రైమరీ స్కూల్ భవనం, ఓపెన్ జిమ్, స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తం అని చెప్పడం జరిగింది. అందులో భాగంగా అంగన్వాడీ భవనం , స్కూల్ భవనం కొరకు భూమి పూజలు నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చక్కటి రాజా సులోచన,(దేవేందర్ రెడ్డి) డిప్యూటీ సర్పంచ్ రవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా లిఅమెజాన్ కంపెనీకి చెందిన లితెలంగాణ జోనల్ మేనేజర్ తాతజీ గారు, సురేష్ గారు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి



దోహదపడే విధంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# దుమాల లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 21**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందె సతీష్ గారి ఆధ్వర్యంలో చెక్కులు అందజేయడం జరిగింది. లబ్ధిదారులు.మానాల స్వప్న 47500

బాస రవితేజ లకు 33000 బద్దిపడిగే లక్ష్మరెడ్డి 10000 రూపాయల సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణి చేశారు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు అనవేని రవి యాదవ్,వార్డ్ మెంబర్లు రామిండ్ల రజిత, స్వామి సీనియర్ నాయకులు మొగుళ్ళ మధు కర్రోళ్ల రాజు ధర్మారపు రవి మల్యాల ఎల్లం కురుకుంట్ల దావీద్ చిట్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి మండల అధ్యక్షులు సద్ది లక్ష్మరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు

# భీమారం ఎస్సైగా ఏ. రాజేందర్ బాధ్యతల స్వీకరణ,,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 21:**

భీమారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ. రాజేందర్ బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు, గతంలో ఇక్కడ పనిచేసిన కె. శ్వేత రామగుండం విఆర్ కు బదిలీ కావడం జరిగింది, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ భీమారం మండలంలోని 11 గ్రామాలను సందర్శించి స్థానికంగా ఉన్న పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ నిషేధిత కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చట్టం ముందు అందరూ సమానమే అని, అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని ప్రజలు పోలీసు సిబ్బందికి అందించాలని అన్నారు,




# రైతు రక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

- **టీఆర్ఆర్ఎస్ నీ అభినందించిన అడిషనల్ కలెక్టర్ ఎన్ రవికుమార్**
- **టీఆర్ఆర్ఎస్ ఉమ్మడి కరీంనగర్ హన్మకొండ జిల్లా అధ్యక్షడు భాస్కర్ హింగే**



**ఎల్కతుర్తి జనవరి 21 (జనసముద్రం)**

రైతుల సమస్యల పరి ష్కారానికి విశేషంగా తమ వంతు కృషి చేస్తున్న టీఆర్ఆర్ఎస్( తెలంగాణ రైతు రక్షణ సమితి) ను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్ .రవికుమార్ అభినందించారు. బుధవారం రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన ఆఫీసులో రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన -2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ హింగే, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి అంబీరు శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి కె మాధవరావు, పరకాల అధ్యక్షుడు మధుకర్ పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అనునిత్యం కృషి చేయాలి

●దోపిడీ పెరిగిపోయినప్పుడు జర్నలిస్టులు వాటిపై అక్షర యుద్ధం చెయ్యాలి

●వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుంటేనే పాత్రికేయరంగంలో గుర్తింపు

●మన వార్త క్యాలెండర్ ఆవిష్కరణలో తాహశిల్దార్ రాళ్ల బండి రాంబాబు

జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి గద్దల కళ్యాణ్

మధిర : జర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలని మధిర తాహశిల్దార్ రాళ్ల బండి రాంబాబు అన్నారు.బుధవారం మన వార్త పత్రిక క్యాలెండర్ ను ఆ పత్రిక మధిర ఆర్ సి ఇంచార్జ్ వేల్పుల రామారావుతో కలిసి తాహశిల్దార్ రాంబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జర్నలిస్టు వృత్తి ఎంతో విలువలతో కూడినదని,సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అనునిత్యం కృషి చేయాలన్నారు.ప్రభుత్వ



పరిపాలనలో లోటుపాట్లు జరిగినప్పుడు,దోపిడీ పెరిగిపోయినప్పుడు జర్నలిస్టులు వాటిపై అక్షర యుద్ధం చేయాలని, వ్యవస్థను,వ్యక్తులను గాడిలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు.మారుతున్న కాలనుగునంగా జర్నలిస్టు వృత్తిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, వృత్తి నియమాలను పాటిస్తూ విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు.అనునిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు ఆరోగ్యాల పట్ల,కుటుంబాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి పాలస్వామి,పల్లపోతు ప్రసాదరావు,సుంకర సీతారాం,తలారి రమేష్, పసుపులేటి శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, దుబాసి రాజేష్,కందుకూరి నరేష్,చల్లా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉప సర్పంచ్ ఫోరం ఎన్నికలు

●అధ్యక్షుడిగా శనిగరపు సందీప్ ఏకగ్రీవ ఎన్నిక

ఎల్కతుర్తి జనవరి 21 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా దండపల్లి గ్రామానికి చెందిన శనిగరపు సందీప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండలంలోని 11 గ్రామాల ఉప సర్పంచులు పాల్గొని ఈ ఎన్నిక నిర్వ హించారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకిన సంతాజి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యం వహించారు.ఉపాధ్యక్షుడిగా గోపాల్‌పూర్ గ్రామ ఉప సర్పంచ్ మారుపాక సందీప్, గౌరవ అధ్యక్షుడిగా బాబుపేట గ్రామానికి చెందిన మేకల బాబు



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా శనిగరపు సందీప్ మాట్లాడుతూ,,తనను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 22

కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ జన్మదిన వేడుకలు గాయత్రి నగర్ లోని చంద్ర గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ , ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బాలాజీ నగర్ మాజీ కార్పొరేటర్ బాబురావు హాజరయ్యారు. అలాగే డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మాట్లాడుతూ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అందరూ తనను ఎంతగానో ఆదరిస్తూ, అండగా నిలుస్తున్నందుకు తాను ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. అలాగే ఎప్పుడూ ప్రజల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తూ, అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, పిల్లి తిరుపతి, జాహేద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# నక్కలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి లో భాగంగా వీధి దీపాల నిర్మాణం

జనసముద్రం న్యూస్ జనవరి 21 నక్కలపల్లి గ్రామం మొయినాబాద్ మండలం

గ్రామ అభివృధి లో భాగంగా వివిధ వార్డులలో గత కొని రోజులుగా వీధి దీపాలు ఏర్పాటు చేయలని గ్రామస్థులు తెలిపిన వినతి మేరకు గ్రామం లో ప్రతి వార్డు ప్రతి గాలి గాలి కి స్ట్రీట్ లైట్స్ ఏర్కటు చేస్తాం అని గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య, అనరు అలాగే ఇందిరమ్మ ఇలు స్లాప్ నిర్మాణం లో భాగంగా సర్పంచ్ మంగళారం యాదయ్య మాట్లాడుతూ గ్రామం లో అర్హులు అయినటువంటి వలకు ఇంకా ఇందిరమ్మ ఇలు ఇపించే ప్రయత్నం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్





మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి....

●రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని.


●మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 21

మహబూబాబాద్ జిల్లా లో పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్., రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి



అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు



జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం,మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి,డి.పి.ఓ హరిప్రసాద్, డీఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు, కేసముద్రం, డోర్నకల్, మరిపెడ మునిసిపల్ కమిషనర్లు , తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

జనసముద్రం న్యూస్ జనవరి 21: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని శాంతి గూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి మరియు నిజాంనగర్ గ్రామ సర్పంచ్ వింజమూరి శేఖర్ ఆధ్వర్యంలో నిజాం నగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య మరియు



కందుకూరు గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన బర్పటి శ్రీకాంత్, వెంకటేష్, లక్ష్మణ్, కిరణ్, కిషోర్, అఖిల్, మధు,వెంకటయ్య, సంతోష్, రాజు,సంజయ్ బుధవారం దేవరకొండ నియోజకవర్గంలోని శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లట్టుపల్లి శేఖర్ రెడ్డి,నల్లవెల్లి దామోదర్ రెడ్డి,కోటయ్య, వెంకటయ్య, సంజీవ,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయకనగర్‌లో అభివృద్ధి దూకుడు

●రూ.75 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

●మల్కాజిగిరి

21 జనవరి,జనసముద్రం న్యూస్ మల్కాజిగిరి నియోజకవర్గం,

వినాయకనగర్ డివిజన్ ఆకుల నారాయణ కాలనీ, సబ్ లేన్‌లలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి బుధవారం ఘనంగా ప్రారంభించారు. రూ.358



లక్షల జీహెచ్ఎంసీ నిధుల్లో భాగంగా ఈ పనులు చేపట్టారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# తుంగతుర్తి ప్రధాన రహదారికి మహర్దశ

●ఆనందం వ్యక్తం చేస్తున్న తుంగతుర్తి ప్రజలు

●ఇది నా కృషి ఫలితమేనని జ్ఞాన సుందర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెల్లడి

జనవరి 21 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం ముఖ్య పట్టణం తుంగతుర్తి నందు మెయిన్ రోడ్డు గుంతల మయంగామారి ప్రజలకు ప్రాణాలకు ప్రమాదకరంగా ఉండేది ఈ రోడ్డు గుంట కోర్టుకు నిత్యం ప్రజలు వస్తుంటారు ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు వస్తుంటారు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రజలు వస్తుంటారు తహసిల్దార్ కార్యాలయానికి పోలీస్ స్టేషన్ కూడా రోడ్డుమీద నడవడం తప్పనిసరి అయింది ఈ రోడ్డు అతి ప్రధానమైనది ఈ రోడ్డు వెంట ప్రయాణిస్తున్న అనేకమంది ప్రయాణికులు వాహనాలపై నుండి అదుపుతప్పి క్రిందపడి గాయాల పాలయ్యారు అదేవిధంగా ద్విచక్ర వాహనాలకు మరియు పెద్దపెద్ద వాహనాలకు ప్రయాణికులకు కూడా ఆటో డ్రైవర్లు కు కూడా పాదచార్లకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉండే ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి కి గౌరవ



రహదారుల భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే మందుల శామ్యూల్ విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని గుంతలను పూర్తి చేయాలనీ ఆదేశాలు ఇచ్చారు. సెప్టెంబర్ మొదటి వారంలో రోడ్డు భవనాల శాఖ ఈఈ డిఈ, ఎఇ. సదరు అధికారులు రోడ్డు ను పరిశీలన చేసి వెంటనే గుంతలను పూడ్చి వేశారు. హస్పటల్ నుండి కోర్టు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు. నాలుగు కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ప్రజల్లో ఆనందం పడుతున్నారు.ఈ రోడ్డు నిర్మాణం కొరకు నేను కృషి చేశాను.ఈ కార్యక్రమంలో......అడ్వకేట్ రవికుమార్, రాజు. కటకం సూరయ్య. కొండా రాజు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ జర్పుల లక్ష్మ దేవేందర్



జనసముద్రం న్యూస్ జనవరి 21: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని ప్రతాప్ నగర్ గ్రామంలో సర్పంచ్ జరుపుల లక్ష్మ దేవేందర్ బుధవారం గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధత,అంకితభావంతో పనిచేస్తూ ప్రతాప్ నగర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని చాటి చెప్పారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునగపాటి పరమేష్,మొకురాల రాము,ఆలేటి కృష్ణ,పుట్ట రమేష్, బత్తుల ఆంజనేయులు, పసుపులేటి శేషయ్య,సంతోష,పులి రజిత,తోటపల్లి పద్మ,నిర్దేశ పెద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మేనేనిసంపత్ రావు కు శ్రద్ధాంజలి ఘటించిన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

జనవరి 21 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మేనేని సంపత్ రావు రిటైర్డ్ ఉపాధ్యాయులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు మరి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులను అధైర్యపడవద్దని అంటూ వారి కుటుంబానికి ధైర్యం తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య సీనియర్ నాయకులు ఎన్నో రామ్మూర్తి నాగేల్లి అరుణ్ కొండరాజు తదితరులు పాల్గొన్నారు



## నేరాల నియంత్రణకు,కమ్యూనిటీ భద్రతకు సీసీ కెమెరాలు దోహఅబశ్రీశ్రీదం చేస్తాయి..



●సీసీ కెమెరాలు ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( జనవరి 21)

జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామంలో దాతల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన



సీసీ కెమెరాలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.అనంతరం దాతలను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,సర్పంచ్ ఉప సర్పంచ్ లు రెడ్డి రత్న,గుంటీ రవి,పోరండ్ల సర్పంచ్ ఉప సర్పంచ్ నక్క హరీష్,మల్లేశం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి,నాయకులు పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి,కడ మహేష్,సత్యనారాయణ,కొండ

# బీసీలను వంచించిన రేవంత్ సర్కార్.






## - బీసీ పొలిటికల్ ఫ్రంట్ ధ్వజం.

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అనులుపై బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తను వైఖరి స్పష్టంచేయాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు.
ఈ మూడు పార్టీలు అగ్రవర్ణ దోపిడీ పార్టీలుగా వ్యవహరిస్తూ బీసీలను నట్టేట ముంచుతున్నాయని ఆరోపించారు.
బుధవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎస్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలరాజ్ గౌడ్ తో పాటు రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ తో కలసి మాట్లాడారూకామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తుంగల తొక్కి బీసీలను మరోసారి నయవంచన చేసిన రేవంత్ రెడ్డి సర్కారని వారు ధ్వజమెత్తారూ
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనులుచేయకుండా మున్సిపల్ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 17శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అయినా బీసీ ఉద్యమం ఫలితంగా బీసీలు చైతన్యవంతులై జనరల్ స్థానాల్లో సైతం సగానికిపైగా గెలువడం శుభపరిణామమనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా నోటిఫికేషన్ వస్తే, మరుసటిరోజు నుంచే రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపడుతానున్నారు. ఈ యాత్రలో భాగంగా బీసీలను మరింత చైతన్యవంతం చేసి గ్రామపంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బిసిలు పోటీ చేయాలని ఆయన పిలుపునిస్తామన్నారు. అగ్రవర్ణాలు బిసి రిజర్వేషన్లపై కుట్ర పన్నుతున్నాయనివిమర్శించారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిసి రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేలా కాంగ్రెస్, బిజెపి పార్టీల పై ఒత్తిడి పెంచేలా పోరాడుతామన్నారు. బిసిల రిజర్వేషన్ల స్పందించకుండా బి.ఆర్ఎస్, కాంగ్రెస్పరస్పరం విమర్శించుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. కృష్ణ జలాలపై మాట్లాడుతున్న కెసిఆర్ కు బిసిల రిజర్వేషన్లపై మౌనంగా ఉండటం విచారకరమన్నారు. బిసిలు 42శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సమావేశంలో రాష్ట్ర కన్వీనర్స్ బైరు శేఖర్ గంగపుత్ర ,యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్,అంబాల నారాయణ గౌడ్, గోలి గిరి రజక, సింగం నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ వినతిపత్రం

**95న్యూస్ చేగుంట ప్రతినిధి జనవరి 21**
పదవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ లో ఏర్పాటు చేయాలని గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు గారికి వినతి పత్రం ఇస్తున్న తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్,రంగారెడ్డి ,మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పట్లూరి యాదగిరి, బాలిశెట్టి రేఖ, సుమతి, మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, మండల బాధ్యులు సరస్వతి, రాధా, విజయలత , తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి: చేగుంట ఎంఈఓ నీరజ

**95న్యూస్ చేగుంట,ప్రతినిధి బుధవారం 21/01/26**
సోషల్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించబడింది... ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట మండల విద్యాధికారి శ్రీమతి నీరజ గారు హాజరై.. విద్యార్థులు సాంఘిక శాస్త్ర అధ్యయనం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకుంటారని, 10వ తరగతి పరీక్షల్లో



ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారావు, రఘుపతి,చల్లా లక్ష్మణ్, యాదగిరి, రవిబాబు, పద్మ, రమ్య శ్రీ సురేష్, ఝాన్సీ, చేగుంట మండల సోషల్ ఫోరం కన్వీనర్ పెంటా గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ టాలెంట్ టెస్టులో తెలుగు మీడియంలో ప్రథమ,ద్వితీయ,తృతీయ గౌతమ్, విష్ణు, ఇందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరీంనగర్, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి నాగ ప్రియ మోడల్ స్కూల్, ద్వితీయ, తృతీయ స్థానంలో భవాని, మయూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియరం జిల్లా స్థాయికి ఎంపికయ్యారు వారికి మండల విద్యాధికారి నీరజ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా రాజ్యాంగ అవగాహన సదస్సు

**కొత్తగూడెం జనవరి 21 95 న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఐ హెచ్ ఆర్ ఏ పాల్వంచ మండల ప్రెసిడెంట్ గుంట్రు వేణు ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మరెల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అని రాజ్యాంగం ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం సమ న్యాయం కల్పిస్తుందని వివరించారు.రాజ్యాగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు బాధ్యతలు విద్యార్థులు తప్పనిసరిగా



తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు పాఠశాల స్థాయి (7--10 తరగతులు)
సింపుల్ ఽ ఇంటరాక్టివ్‌గా
కథల రూపంలో రాజ్యాంగం (అంబేద్కర్ జీవితం,
స్వాతంత్ర్య పోరాటం
కార్టూన్లు, పోస్టర్లు, వీడియో క్లిప్స్
"నా హక్కు -- నా బాధ్యత" కార్యకలాపాలు
మాక్ అసెంబ్లీ / మాక్ కోర్ట్ నిర్వహణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా . విద్యార్థులు చిన్న వయసు నుండే రాజ్యాంగ పట్ల అవగాహన కలిగి ఉంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ప్రతి పాఠశాలలో వారానికి ఒక్కరోజైనా భారత రాజ్యాంగాన్ని హక్కులను ముఖ్యమైన ఆర్టికల్స్ ను తరగతులు తెలియజేస్తే బాగుంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ జి భాస్కరరావు ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాత్రికేయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోతుల బెడదపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారికి చేగుంట పాలకవర్గం వినతి

**95న్యూస్ చేగుంట ప్రతినిధి జనవరి 21**
చేగుంట గ్రామంలో కోతుల బెడద విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉదయం స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు కోతుల దాడుల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి బయటకు రావడమే కష్టంగా మారిందని వారు తెలిపారు.



## వినతి పత్రం సమర్పణ

ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ చేగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, ఉప్ప సర్పంచ్ మహ్మద్ రఫీ, వార్డు సభ్యులు వంశీ, మహ్మద్ ఆరిఫ్, ఆకుల సుఖేందర్, కోయల్ కార్ రవి, తలారి లింగం, శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్ గార్లు కలిసి మెదక్ జిల్లా అటవీ శాఖ అధికారి జోజీ గారికి వినతి పత్రం సమర్పించారు.

## ప్రజల అభిప్రాయం

గ్రామస్థులు కోతుల బెడదను తగ్గించేందుకు అటవీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు.

# పరిగి పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన సదస్సు పరిగి ఎస్ఐ. మోహన్ కృష్ణ




**95 న్యూస్ పరిగి**
జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు పలు సూచనలు చేసిన పరిగి పోలీసులు.అనంతరం వారు మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు సంభవించి కుటుంబాలు రోడ్డున పడతాయనీ అన్నారు.ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవన్న పరిగి ఎస్సై మోహన్ కృష్ణ.

# ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 21**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం కిష్టాపురం గ్రామానికి చెందిన నునవత్ శంకర్ మహేశ్వరి కి 17 వేల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కాచనపల్లి ఉప సర్పంచ్ సావిత్రి మాట్లాడుతూ ఆర్థిక పరమైన ఇబ్బందులతో గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్షిక రాజు బొమ్మల పాండురాజు



బానోత్ రాంబాబు గూగులొత్ సోమ్లా బానోత్ కిషన్ గూగులొత్ రాజు ఎస్.కె యూసఫ్ కాచనపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బానోత్ సోనీ చింత శ్రీరామ్ చాట్ల కుమారి అల్లెం కృష్ణవేణి గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే కి కాంగ్రెస్ ప్రభుత్వనికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# దళిత వర్కింగ్ జర్నలిస్ట్ గోపిని పరామర్శించిన నాయకులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 21**
మహబూబాబాద్ జిల్లా లో
దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు లేతకుల గోపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకున్న దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం జమాండ్లపల్లి లోని వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ మాసం సంక్రాంతి రోజు అనగా జనవరి 15న డోర్నకల్ నుండి మహబూబాబాద్ కు మోటార్ సైకిల్ పై వస్తుండగా మార్గమధ్యంలో బలపాల గ్రామం సమీపంలో



మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోగా తలకు, కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు కాగా తలకు, మోకాలుకు కుట్లు పడినాయి. ఆసుపత్రిలో చికిత్స చేసుకుని ఇంటి వద్ద ఉంటూ చికిత్స తీసుకుంటున్నాడు. గోపిని పరామర్శించిన వాటిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు చింతకుంట్ల ఏకాంబరం, కొత్తపల్లి కిషోర్ ఉన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి,

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 21**
మహబూబాబాద్ జిల్లా,లో
భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు, బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, భారత గణతంత్ర దినోత్సవం నిర్వహణ సందర్భంగా జిల్లాలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షమ పథకాల అమలు అందుతున్న వివరాలపై జిల్లా సమగ్ర నివేదిక ప్రసంగం రూపంలో రూపొందించాలని, వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర సమరయోధులు,అతిథులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్



సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు, వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు,
జిల్లాలోనీ అన్ని మున్సిపల్ పరిధిలలో గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు,
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డి.ఎస్.పి తిరుపతిరావు,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 21**
మహబూబాబాద్ జిల్లా
నర్సింహులపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు.భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ మాట్లాడుతూ.. భక్త మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీల ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. అన్ని రంగాల్లో ముందుండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల యాకయ్య,జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్,బాల్యం శ్రీనివాస్,కూరపాటి శ్రీనివాస్,కొండబత్తిని సోమయ్య,పెండెం యాదగిరి,కోట రమేష్,సాగర్,సుధాకర్ తదితరులు ఉన్నారు.

# శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా మున్సిపల్ ఎన్నికలు జరిగేలా చర్యలు,

## మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 21, 2026:**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా జరిగేలా 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్, పోలింగ్, లెక్కింపు వంటి కీలక కార్యక్రమాల సమయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి నిర్ణయించిన 48 గంటల వ్యవధిలో నిబంధనలను ఉల్లంఘించే కార్యక్రమాలు, బహిరంగ సమావేశాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభ, ఊరేగింపు, ప్రసంగాలు, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా ప్రచారం, ఓటర్లను ప్రభావితం చేసే



కార్యక్రమాలను నిర్వహించడం నిషిద్ధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయుధాలు కలిగి ఉండడం, ప్రచార వాహనాలు, ప్రచారం చేయడం, 5 కంటే ఎక్కువమంది కలిసి ఉండడం, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత్ నాగరిక్ సురక్ష సంహిత చట్టంతో పాటు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# అలాంటి సినిమాలు హీరోలతో మాత్రమే చేస్తారు: మాళవిక మోహనన్

గతేదాది విడుదలై సంచలనం సృష్టించిన సినిమాల్లో 'కొత్తలోక: చాప్టర్ 1' ఒకటి. చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ గా నిలిచింది. తాజాగా మాళవిక మోహనన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి సినిమాలను హీరోలతో చేయడానికి మాత్రమే నిర్మాతలు ఆసక్తి ప్రదర్శిస్తారని అన్నారు. "మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు కలెక్షన్లు రావని చాలా మంది నిర్మాతలు భావిస్తారు. అందుకే హీరోయిన్?లు లీడ్‌రోల్ చేసే వాటిని అధిక బడ్జెట్‌తో తీసేందుకు ముందుకు రారు. మహిళా ప్రాధాన్యత ఉన్న చిత్రాలకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపరు.. అందుకే అవి తక్కువగా వస్తుంటాయి. వీటికి 'కొత్తలోక' సమాధానం చెప్పింది. యువ నటి ప్రధానపాత్రలో చేసిన ఆ చిత్రం రికార్డులు సృష్టించింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు చేసింది. కల్యాణి ప్రియదర్శన్ ఆ పాత్రకు న్యాయం చేస్తుందని దర్శకనిర్మాతలు నమ్మారు కాబట్టే ఆ చిత్రం అంతటి విజయాన్ని సొంతం చేసుకుంది" అని మాళవిక అన్నారు. గతేదాది ఆగస్టులో విడుదలైన 'కొత్తలోక: చాప్టర్ 1' అత్యధిక కలెక్షన్లు (రూ.300 కోట్లుం) రాబట్టిన మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో డొమినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ సినిమా తెలుగులోనూ ఆదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ 'జియో హాట్‌స్టార్' లో స్ట్రీమింగ్ అవుతోంది.

# రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా 'అందరివాడు' నటి..

2000ల్లో వరుస సినిమాలతో అలరించారు నటి రిమీ సేన్. బాలీవుడ్, టాలీవుడ్‌ల్లో అగ్ర హీరోలతో నటించిన ఆమె ప్రస్తుతం దుబాయ్‌లో రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా వ్యాపారం చేస్తున్నారు. సినిమా అవకాశాలు తగ్గడంతో ఆ వ్యాపారంలోకి వెళ్లి తన కెరీర్‌ను మార్చుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిమీ ఈ మాట చెప్పడంతో ఒక్కసారిగా ఆమె పేరు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "దుబాయ్ నన్ను ప్రేమతో స్వాగతించింది. ఇక్కడి జనాభాలో 95 శాతం మంది ప్రవాసులే ఉన్నారు. దుబాయ్ ప్రజలు అందరి గురించి ఆలోచిస్తారు. సౌకర్యవంతమైన జీవితాన్ని గడపొచ్చు. భారత్‌తో పోలిస్తే.. దుబాయ్‌లో వ్యాపార అవకాశాలు సులభంగా లభిస్తాయి. ఇక్కడ రియల్ ఎస్టేట్ మార్కెట్ కూడా సజావుగా పనిచేస్తుంది ఎందుకంటే క్రమశిక్షణ ఎక్కువ" అని రిమీ సేన్ తెలిపారు. 1981లో పుట్టిన రిమీసేన్ అసలు పేరు సుభమిత్రసేన్. 1996లో బెంగాలీ చిత్రం 'ధాము'తో బాలనటిగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత 2001లో 'ఇదే నా మొదటి ప్రేమలేఖ'తో తెలుగు ప్రేక్షకులను పలకరించారు. 2005లో చిరంజీవి సరసన 'అందరివాడు'లో నటించి ఆకట్టుకున్నారు. 2011లో చివరిసారి ధులియా దర్శకత్వంలో వచ్చిన 'తిగ్మాన్షు'లో నటించారు. 2016లో ఆమె 'బుధియా సింగ్ – బోర్న్ టు రన్' అనే చిత్రానికి నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ చిత్రం 63వ జాతీయ అవార్డులలో ఉత్తమ బాలల చిత్రంగా ఎంపికైంది.



# రికార్డులు కాదు.. ప్రేక్షకుల ప్రేమే శాశ్వతం




"రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ, ప్రేక్షకులు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం" అంటున్నారు కథానాయకుడు చిరంజీవి. తన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం బాక్సాఫీస్ బరిలో భారీ విజయాన్ని అందుకున్న నేపథ్యంలో తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు. "మా చిత్రానికి ప్రేక్షక దేవుళ్ల ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేనెప్పుడూ నమ్మేది ఒకటే. నా జీవితం మీ ప్రేమాభిమానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈరోజు మళ్లీ అదే నిజమని నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది. నా ప్రాణ సమానమైన అభిమానులది, డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకి ప్రాణం పెట్టి పని చేసిన ప్రతి ఒక్కరిదీ. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలిచిన వారందరిది. వెండితెరపై నన్ను చూడగానే ప్రేక్షకులు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే నా శక్తి. ఈ బ్లాక్‌బస్టర్ విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు అనిల్ రావిపూడికి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు చిత్ర బృందం మొత్తానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం" అంటూ చిరు తన లేఖలో రాసుకొచ్చారు. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో 'హై...హై' అంటూ సాగే పాట అభిమానులను అలరించింది. ఈ పాట పాడింది చిరంజీవి మేనకోడలు నైరా అని తెలియచేస్తూ అనిల్ రావిపూడి పోస్ట్ పెట్టారు. నైరా... చిరు సోదరి మాధవి కుమార్తె అని వెల్లడించారు.

# పవన్ కల్యాణ్ అంత ధైర్యంగా ఎవరూ ఉండరు: నిధి అగర్వాల్

తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్?. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. "పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్?గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను" అని నిధి అన్నారు. ఇక కొన్ని రోజులుగా బాలీవుడ్‌లో చర్చనీయాశంగా మారిన నెగెటివ్ పీఆర్ వ్యవస్థ గురించి నిధి ప్రస్తావించారు. "ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయి" అని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.



# టొవినో మాస్ లుక్



మలయాళ నటుడు టొవినో థామస్, కయాదు లోహర్ జంటగా నటిస్తున్న చిత్రం 'పల్లి చట్టంబి'. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాని డీజో జోస్ ఆంటోనీ తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ సామాజిక మాధ్యమాలలో అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఏప్రిల్ 9న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకురానుందని పేర్కొంటూ.. మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించింది. ఈ పోస్టర్‌లో టొవినో ఇంతకు ముందెన్నడూ చూడని మాస్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకునేలా ఉన్నాడు. విజయ్ రాఘవన్, సుధీర్, బాబురాజ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. 1950,60ల కాలం నాటి చారిత్రక నేపథ్యంతో ఈ సినిమా రూపొందినట్లు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,జనవరి 22,2026

# బాల్య వివాహరహిత, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలోపాల్గొన్న రావి ఫణి.



**( మైలవరం) జనవరి 21 జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
కొండపల్లి మున్సిపాలిటీలో వెస్ట్ ఇబ్రహీంపట్నం ముస్లిం నివాసాల మధ్య మసీదు నందు నిర్వహించారు
ఆ కార్యక్రమంలో కొండపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రావి ఫణి మాట్లాడుతూబాల్య వివాహాలు
నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి మైనర్ బాలికలకు మైనర్ బాలుడులకు వివాహాలు జరిపిస్తూ చిన్న వయసులోనే ఆడపిల్లలు ప్రాణం పోయేంత పరిస్థితులు,ఎదుర్కొంటున్నారు .చిన్న వయసులోనే వివాహాలు జరిపించడం వల్ల వారు బతకడానికి పడడానికి పాటుపడుతూ ప్రాణాలు మీదుగా తెచ్చుకుంటున్నారు కాబట్టి ప్రతి తల్లిదండ్రులు ఈ విషయాలను గమనిస్తూ చిన్న వయసులో మనం పిల్లలకు వివాహం జరిపించకూడదు అని గ్రహించి మన పరిసర ప్రాంతాల్లో కూడా అలాంటివి జరిగితే స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక మహిళలతో అంగన్వాడి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఎస్.కె ముస్తఫా, ఇంటికా ప్రజ్వి, ఎస్.కె, అస్సాం మహమ్మద్, ఎస్కే దావత్, ఎస్ కే భాష, మత పెద్దలు, అంగన్వాడి వర్కర్లు, కే బుల్లెమ్మ, ఎస్కే హసీనా, ఈ రాణి, కే కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మేకల దాసు కి శుభాకాంక్షలు తెలియజేసిన అల్లం బ్రహ్మారెడ్డి



**జనసముద్రంన్యూస్, జనవరి 21;**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ గా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన మేకల దాసు ని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని పాలువాయి సొసైటీ చైర్మన్ అల్లం బ్రహ్మారెడ్డి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# 37వ జాతీయ రహదారి మాస ఉత్సవాలలో భాగంగా ప్రమాదాలు నివారణే లక్ష్యంగా సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు..

## జనవరి ఒకటి నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నారు.



**( మైలవరం) జనవరి 21 జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, బుధవారంఉదయం, 37వ జాతీయ రహదారి మాస ఉత్సవాలలో భాగంగా, ఇబ్రహీంపట్నం సెక్టర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సూచనల మేరకు, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో బూడిద చెరువు నుంచి వచ్చే టిప్పర్ లారీ డ్రైవర్లకు ఓనర్లకు దిశా నిర్దేశలూ చేస్తున్న ట్రాఫిక్, సీఐ, కృష్ణ,ఏర్ ఎస్సై లక్ష్మణ్, తన సిబ్బందితో కలిసి పాల్గొని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని మూలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ తెలియపరిచారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, డేవిడ్ రాక్ ఫిల్, ట్రాఫిక్, సి ఐ, కృష్ణా,ట్రాఫిక్ ఆర్,యాస్, ఐ,సేఫ్టీ ఆఫీసర్, శ్రీనివాస్, సెక్యూరిటీ మేనేజర్, ఉమామహేశ్వరరావు, టీచర్స్, పేరెంట్స్, నేషనల్ హైవే పెట్రోలింగ్ టీమ్, పాల్గొన్నారు,
ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే వాహనదారుల వాహనాల భద్రతే లక్ష్యంగా ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని మీ తల్లిదండ్రులకు మీరు కూడా భద్రత జాగ్రత్తలు తెలియపరచాలని ట్రాఫిక్ సిబ్బంది కోరారు ప్రతి ఒక్కరు కూడా బాధ్యత వహించి వాహనాలు నడపాలి అంటూ ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారిపై తగు జాగ్రత్తలు చేపట్టాలని రోడ్లకు ఇరువైపులా వాహనాలు నిలుపుతూ వాహనాల భద్రతకు భంగం కలిగించకూడదని వాహనదారులకు రోడ్లకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారస్తులకు పాదచారులకు వివరించారు తదనంతరం ఆటో డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు కార్యక్రమంలో జాతీయ రహదారి అధికారుల ఆధ్వర్యంలో పనిచేసే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఆక్రమణల తొలగింపు పేరుతో పేదల పొట్టగొడితే అడ్డుకుంటాము : యరమల రామ్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 21;**
గత కొన్ని రోజులుగా మాచర్ల లో ఆక్రమణల తొలగింపు పేరుతో పేదలు పొట్టకూటి కోసం చేసుకుంటున్న చిరు వ్యాపారాలను ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చివేయటం దారుణం. గత సంవత్సరం గా.. దీని గురించి సర్వే చేసి హద్దులు వేసిన నష్టపోయే వారి వివరాల పై, వారి ప్రత్యామ్నాయం పై ఏమాత్రం ఆలోచన చేయకపోవడం అన్యాయం. ఇప్పటికే పట్టణంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను, యార్డు, ఆ ర్బి, మున్సిపల్ కోరి స్థలం లో కాంప్లెక్స్ కడితే కొన్ని వందల మంది స్థలం కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం దొరుకుతుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఆకోవలో పనులు చేసుకోవాలి. లేకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో గట్టి ఎదురు దెబ్బ తప్పదు. ఈ కార్యక్రమంలో రెంటచింతల పార్టీ అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, మైనారిటీ షైక్ షకీరాలి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి కి ధన్యవాదాలు తెలియజేసిన కొమెర అనంతరాములు

**జనసముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 21;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఉన్న పల్నాడు ప్రజల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా తనను నియమించినందుకు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కొమెర అనంతరాములు తన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.





# బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన గ్రామ పెద్దలు.



**కుందుర్పి, జనవరి 21, జనసముద్రం న్యూస్, ;**
కళ్యాణదుర్గం ప్రజా వేదికలో మంగళవారం కుందుర్పి మండలకేంద్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోవత్సవాలకు కళ్యాణ దుర్గం, శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు వారిని కుందుర్పి గ్రామ పంచాయతీ తరుపున గ్రామ పెద్దలు , నాయకులు ఘనంగా ఆహ్వానిస్తున్నారు.
ఆలయ ధర్మ కర్త,ఎ, సత్యనారాయణ శాస్త్రి,
పెద్దలు,నాయకులు , హాజరు య్యారు. శాసనసభ్యులు అమిలినేని,ని ప్రజలు అలాగే మా గ్రామంలో జాతర సందర్భంగా త్రాగు నీటి సమస్యను ఇబ్బంది లేకుండా పరిష్కారం చేయాలని ఆయన ద్రుష్టికి తీసికెళ్ళారు.
వెంటనే అమిలినేని అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో నీటి విషయం మాట్లాడి ,ఈ రోజు నుండి బ్రహ్మోత్సవాలు ముగిసేవరుకు రోజూ శ్రీరామిరెడ్డి నీళ్లు ఇవ్వండి అని అధికారులును ఆదేశించారు. అందుకు అక్కడికి వచ్చిన నాయకులు,పెద్దలు, ప్రజలు ప్రత్యేకంగా అమిలినేనికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని, నైపుణ్యం ప్రదర్శించాలి.

## -బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం.



**కుందుర్పి, జనవరి 21, జనసముద్రం న్యూస్ ;**
నేటి పోటి ప్రపంచంలో కాలానికి అనుగుణంగా సాంకేతికంగావిజ్ఞానంపరంగావిద్యార్థులుఅలవరుచుకొని విద్యాలో ప్రతిభ, నూతన నైపుణ్యంలును ప్రదర్శించాలని, ఆదిశగా ముందుకు పయనించాలని యర్రగుంట వాసి, యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్,జయన్న అన్నారు.
జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత ప్రాజెక్టు డైరెక్టర్, అరుణ వారి ఆదేశాల మేరకు
మంగళవారం గుంతకల్లు లోని కేజీబివి కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ మహుమ్మూదా అధ్యక్షతన జరిగింది .
జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి మాట్లాడుతూ. బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల లైంగిక వేధింపుల చట్టం గురించి బాలల హక్కుల గురించి చట్టాలు గురించి మహిళల చట్టాల గురించి చిన్న వయసులోనే బాల్య వివాహం చేసుకోరాదని, వాటి యొక్క నష్టాలు గురించి నిశితంగా వివరించారు. మంచి ప్రవర్తనతో మెలగాలని తనకంటూ ఒక ధ్యేయం ఉంచుకోవాలని వాటి మీదనే ఫోకస్ చేసి బాగా చదువుకోవాలి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని చెప్పారు.
పిల్లల లైంగిక వేధింపుల చట్టం ఫోక్సో చట్టం గురించి జిల్లా లీగల్ ఆఫీసర్ సంధ్యారాణి చక్కగా వివరించారు.
మహిళల చట్టాల గురించి జిల్లా లీగల్ అడ్వకేట్ శ్రీకళ పిల్లలు కు వివరించారు.
యర్రగుంట వాసి,గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ ,డైరెక్టర్ ,జయన్న మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగాసాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకుని నూతన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు.పబ్లిక్ పరీక్షలు దగ్గర లో ఉండటంతో పిల్లలు విలువైన సమయాన్ని వృదా చేయకుండా కష్టపడి చదివి ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.
జిల్లా మహిళా సాధికారత సిబ్బంది మాట్లాడుతూ. పిల్లలు మీరు అత్యవసర సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు 1098, ఉమెన్ హెల్ప్లైన్ 181 పోలీస్ హెల్ప్ లైన్ 100 కు డయల్ చేయాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.
ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మావతి జిల్లా ఔట్రీచ్ వర్కర్ వి. రమాదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు

# చిన్న పోలు శివారెడ్డి 6, వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమం లో అన్నదానం

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జనవరి 21,**
ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం బొజ్జవారి పల్లి గ్రామపంచాయతీ దాదివాండ్లపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు చిన్నపోలు శివారెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని చిన్నపోలు శంకరమ్మ వారి కుమారుడు చిన్నపోలు వెంకట సుబ్బారెడ్డి కోడలు వీణ దంపతులు మనవరాలు సంకృతి మనవడు స్వాహాన్ రెడ్డి చిన్న పోలు వారు కుటుంబసమేతంగా ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 21.01.2026, మధ్యాహ్నం మరియు సాయంత్రం కీర్తిశేషులు



చిన్నపోలు శివారెడ్డి 6, వ వర్ధంతి సందర్భంగా అద్భుతమైన ప్రత్యేక అన్నదానం జరిపించి చిన్నారులకు బాల బాలికలకు వృద్ధులకు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు అద్భుత అన్నదానం జరిపి అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు సమాజంలో ప్రతి ఒక్కరు పుట్టినరోజులు పెళ్లి రోజులు మరి ఎలాంటి శుభకార్యాలైన వారి కుటుంబ సభ్యులు పండుగలు చేసుకుని ఆనందించే రోజులలో ఆశ్రమాన్ని ఎంచుకొని అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్న కీర్తిశేషులు చిన్నపోలు శివారెడ్డి కుటుంబ సభ్యులు సేవా భావంతో అన్ని శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆశ్రమ బృందం తెలిపారు
9703105755,9030068619,7382868619, 8501005384,7893603901,9440883354.

# నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 21 :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. ఈ నెల 23 న నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణంలో జన్మదిన వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ, వార్డు, బూత్ ఇన్చార్జ్ లు సమన్వయంతో ఒక వేడుకగా కూటమి పార్టీల వారిని కలుపుకొని అట్టహాసంగా వేడుకలను, సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు.

# గంటా సుబ్బారాయుడు భౌతికాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి,జనసముద్రం న్యూస్ జనవరి 21**
బుధవారం రాయచోటి పట్టణం పాత రాయచోటి లో గంటా సుబ్బారాయుడు అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అప్కాస్ వర్కర్స్ డేట్ ఆఫ్ బర్త్ సరిదిద్దండీ



**జనసముద్రం న్యూస్,గాజువాక, విశాఖపట్నం,జనవరి22**
ఆప్కాస్ వర్కర్ల ప్రోబ్లం డేట్ అఫ్ బర్త్ సరిదిద్దండి అని జివిఎంసి ప్రధాన వైద్యధికారిడాక్టర్ నరేష్ కుమార్ ఆప్కాస్ ఎండికి లేఖ రాశారు. 2025సం,. లో రిటైర్మెంట్ అయిన 19మంది పారిశుద్ధ్యం కార్మికులకు రీ ఎంట్రీ పోస్టింగ్ సర్క్యులర్ ఇచ్చరి జివిఎంసి 67 వ వార్డు పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం లో పాల్గొన్న గాజువాక జోన్ బాధ్యులు కార్యదర్శి గొలగాని అప్పారావు మాట్లాడుతూ తెలియజేశారు.
అలాగే ఎం డి ఎఫ్ ఆర్ ఎస్ మస్తర్ బదిలీగా తంబ్ మిషన్లు రాబోతున్నాయి ప్రయోగాత్మకముగా 67వ వార్డు లో ఉన్న తంబ్ మస్తర్ మిషన్ వల్ల ప్రాబ్లం తో కార్మికుల జీతాలు కోత విధించారు అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జివిఎంసి కమీషనర్ సరిచేయ గలరని కోరుతున్నామన్నారు. సూర్యనారాయణ, సింహాచలం శ్రీను తదితరులు పాల్గొన్నారు

# దివంగత ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న 25 వ వార్డు ఇంచార్జి - దొడ్డా చందు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 20:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. జోహార్ ఎన్టీఆర్.. జోహార్ ఎన్టీఆర్, ఎన్టీఆర్ అమరహే.. ఎన్టీఆర్ అమరహే, కొనసాగిద్దాం.. ఎన్టీఆర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంఛార్జ్ దొడ్డా చంద్రశేఖర్ రావు (చందు), వార్డు నాయకులు ఎస్కే లాలు, దొడ్డా వెంకటేష్, జక్కీ నాగ, బొజ్జ శ్రీను, ఎస్కే బాషా, చిరుమామిళ్ళ శేఖర్, మందుల గణేష్, బుట్టి మారుతి పాల్గొని అంబేద్కర్ పార్క్ సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు

# సీసీ రోడ్లకి శంకుస్థాపన చేసిన టిడిపి నేతలు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 21 ద్వారకాతిరుమల.**
ద్వారక తిరుమల గ్రామంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ఇప్పటి వరకు రహదారి సౌకర్యం లేని సుమారు 30 గృహాలకు ఇటీవలే ఎమ్మెల్యేని కలిసి విన్నవించగా వెంటనే స్పందించి ఉపాధిహామీ నిధులు నుంచి రూ.12 లక్షలు నిధులు మంజూరు చేశారు. బుధవారం సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత మరియు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గ్రామ టీడీపీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు , గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు , గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, గ్రామ పార్టీ నాయకులు, గువ్వల మావుళ్ళ రావు ,అందుగుల రాములు , గోరంట్ల చంద్రశేఖర్ ,నాగు తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ కు అడ్డంగా ఉన్న తోపుడుబండ్లను తొలగించండి:-ఎంపీడీవో నసీమా






**సత్య సాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం**
**జన సముద్రం న్యూస్ జనవరి 21**
తలుపుల మండల కేంద్రంలో స్థానిక మూడు రోడ్ల కూడలి నందు రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా తోపుడుబండ్లు ఉంటున్నాయని అలాగే ప్రయాణికులు బస్సు షెల్టర్ కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎంపీడీవో నసీమా తోపుడు బండ్ల యాజమాన్యల పై ఆగ్రహించారు. బస్సు సెంటర్ వద్ద బస్సు ఆపి ప్రయాణికులకు సహకరించాలని పలువురికి సూచించారు. విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులు బస్సు షెల్టర్ కు దారి లేక కిరాణా దుకాణల వద్ద వేచి ఉన్నారని గమనించిన ఎంపీడీవో నసీమా ఎట్టి పరిస్థితుల్లోను విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా వారి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు బస్సు షెల్టర్ చుట్టుపక్కల ఇష్టానుసారంగా తోపుడు బండ్లు ఉంచితే అలాంటి వారి పైన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రెండు రోజుల లో వారికి నోటీసులు అందజేయాలని పంచాయతీ కార్యదర్శి రవణప్ప నాయుడుకు ఆదేశించారు.
అమ్మయ్య తమ సమస్య తీరినట్లే
ఎంపీడీవో నసీమా కు విద్యార్థులు కృతజ్ఞతలు
తలుపుల మారుమూల గ్రామాల నుంచి విద్యార్థులందరూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులు తిరుగు ప్రయాణంలో మండల కేంద్రంలో స్థానిక మూడు రోడ్ల కోడలి సమీపంలో ఉన్న బస్సు షెల్టర్ కు విద్యార్థులు వెళ్లాలంటే తోపుడు బండ్లు ఇష్టానుసారంగా అడ్డంగా ఉంచారని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే వారమని తామంత స్వగ్రామానికి వెళ్లాలంటే విద్యార్థులందరూ కలిసి అక్కడక్కడ దుకాణ దారుల వద్ద నిలిచే వారమని అమ్మయ్య నేటికి తమ సమస్య పరిష్కరిస్తున్న ఎంపీడీవో కు విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## 9 మందితో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన ట్రస్ట్ బోర్డు నియామకం..!



| Sl. No | Name of the Applicant |
|---|---|
| 1. | Sri Komera Anantha Ramulu, S/o. Guravaiah |
| 2. | Sri Mamillapalli Bramarachary, S/o. Srinivasa Chary |
| 3. | Sri Gandham Srinivasa Rao, S/o. Venkata Swami |
| 4. | Smt. Bommanaboina Venkateswaramma, W/o. Panchandra Rao |
| 5. | Smt. Boddu Nagendramma, W/o. Narasimha Reddy |
| 6. | Smt. Gobburi Lakshmamma, W/o. Koti Narasaiah |
| 7. | Smt. Akula Aruna, W/o. Koteswara Rao |
| 8. | Smt. Dodda Durgamma, W/o. Venkataiah |
| 9. | Sri Adigoppula Chennakesava Charyulu, S/o. Narasimha Charyulu, Archaka (**Ex-Officio member**) |

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 21 :**
పల్నాటి ప్రజల ఆరాధ్య దైవం మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామక వివరాలను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.
9 మంది సభ్యులతో కూడిన ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం అనంతరం స్వామి వారి నిత్య కైంకర్యాలలో భాగస్వామ్యం వహిస్తారు.
ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన సభ్యులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభినందనలు తెలియజేశారు.

## ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్, మాజీ మంత్రి జవహర్ ని కలిసిన మాచర్ల టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 21;**
ఏపీ మాజీ మంత్రి, ఎస్సీ కమీషన్ ఛైర్మన్ ని బుధవారం మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, యెనుముల కేశవ రెడ్డి పలువురు టీడీపీ నాయకులు విజయవాడ లోని ఎన్టీఆర్ భవన్లో పూలబొకే అందజేసి, శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

## ఘనంగా వావిలికొలను సుబ్బారావు జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట, జనసముద్రంన్యూస్, జనవరి 21:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయం సమీపంలో శృంగి శైలం పై వెలసిన వావిలి కొలను సుబ్బారావు (వాసుదాసు) 164 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి .టీటీడీ అధికారులు ఉదయం ఏడు గంటలకు నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. మొదట పంచామృత అభిషేకాలు, అర్చన, నివేదన మహా మంత్ర హారతి షాత్మర తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించి అనంతరం వాసుదాసు జీవిత చరిత్ర ప్రవచనం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు, లంక లితీష్.

**(మైలవరం) జనవరి 21: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లో బుధవారం మైలవరం యాదవులు బజారుకు చెందిన నల్లిబోయిన సాంబశివరావు ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టరు ను మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ట్రాక్టరు నడిపి ప్రారంభించారు ,లంక లితీష్ సాంబశివరావు అభినందించి మంచిగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.






## మండల స్థాయి స్పెల్ బి కాంపిటేషన్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 21:**
మండల స్థాయి స్పెల్ బి కాంపిటేషన్ బుధవారం జడ్పీహెచ్ఎస్ ఒంటిమిట్టలో నిర్వహించామని ఎంఈఓ లు వి లావణ్య, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తెలిపారు.
ఇంగ్లీషు ప్రజెంట్ సిలబస్ వరకు ఓరల్ అండ్ రిటన్, మీనింగ్, ప్రొనౌన్సియేషన్ అండ్ అక్యూరసీ పై కాంపిటీషన్స్ నిర్వహించామన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులు కాంపిటీషన్స్ లో పాల్గొన్నారని వారు తెలిపారు. కాంపిటేషన్ నందు రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఒక్కొక్క తరగతి చొప్పున ముగ్గురిని, ఆరవ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు ఒక్కో తరగతికి ఒకరి చొప్పున జిల్లా స్థాయికి పంపించడం జరిగింది అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొంది మండలానికి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ములకలచెరువు వద్ద కారు ఢీకొని రైతు దుర్మరణం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 21 జనవరి :**
అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగి రైతు దుర్మరణం పాలయ్యాడు. తంబాలపల్లి నియోజకవర్గం లో బుధవారం జరిగిన విషాదకర ఘటనపై బాధితుడి కుటుంబీకుల కథనం ములకలచెరువు వడ్డిపల్లికి చెందిన చౌడప్ప కొడుకు రైతు శివశంకర్(42), తంబళ్లపల్లి మార్గంలోని అడవిచెరువు క్రాస్ వద్ద ఉండే వ్యవసాయ పొలంవద్దకు బైకులో వెళుతుండగా, ఒకారు వేగంగావచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. స్థానికులు108లో మదనపల్లికి తరలించగా అప్పటికే మృతి చెందాడు.



## అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శివ నారాయణ శర్మ



**జనసముద్రం న్యూస్, మదనపల్లి జనవరి 21:**
అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్గా శివ నారాయణ శర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు.
ఈ సందర్భంగా ముందుగా నూతన సంయుక్త కలెక్టర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను గౌరవపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ తో పలు విషయాలు చర్చించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో ఛాంబర్ లోకి ఆహ్వానం పలకగా నూతన సంయుక్త కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, అధికారుల సహకారంతో అన్నమయ్య జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా నిలబెట్టేందుకు కృషి చేస్తానన్నారు.
నూతన సంయుక్త కలెక్టర్ ను మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదనరావు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మదనపల్లి ఆర్టీసీ బస్టాండులో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 21 జనవరి:-**
స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు టూ టౌన్ ఎస్ఐ రహీముల్ల తెలిపారు. ఆర్టీసీ గేటు సమీపంలో సుమారు 40 ఏళ్ళ వయసున్న వ్యక్తి చనిపోయి ఉండడాన్ని స్థానికంగా ఉన్న ఆటో డ్రైవర్లు గుర్తించి సమాచారం అందించగా, వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించామన్నారు. అనంతరం మృత దేహానికి పంచనామా నిర్వహించి, సీఐ ఆదేశాలతో ఏ ఎస్ ఐ రమణ సిబ్బంది డెడ్ బాడీ ని జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించామని తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు వెంటనే మదనపల్లి రెండవ పట్టణ పోలీసులను ఆశ్రయించాలని ఎస్సై కోరారు 9440796741 కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు..

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి-తాహసిల్దార్ దామోదర్ రెడ్డి







**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జనవరి 21**
విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఒంటిమిట్ట తాహసిల్దార్ దామోదర్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శ్రీ సాయి కాళేశ్వర్, మెమోరియల్ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రెషర్ డే ఫేర్వెల్ డే ఫంక్షన్ కు ఒంటిమిట్ట తాహసిల్దార్ దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశయాలతో ఉన్నత చదువులు చదివిస్తున్నారన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు అనుగుణంగా విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకుడు అనుపాటి సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య కళాశాల ప్రిన్సిపాల్ ఆలూరి వెంకట సురేష్ పాల్గొని ప్రసంగించారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో జె.ఈ.ఈ మెయిన్స్ పరీక్షలు.

**మైలవరం జనవరి 21: జన సముద్రం న్యూస్ ప్రతినిధి;**
స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జె.ఈ.ఈమెయిన్స్పరీక్షలను నిర్వహించుచున్నారు. మా కళాశాల సెంటర్ నందు ఈ రోజు నుండి 24 వ తేదీ వరకు మరియు 28, 29, వ తేదీలలో జరుగుతాయని ,ఐదు రోజులలో మొత్తం 2642 మంది విద్యార్థిని విద్యార్థులు పరిక్ష రాస్తారని, వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తామని, అందులో భాగంగా ఈ రోజు 375 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తెలిపారు.



## ఆశ్రమిచ్చారు.బంధువులకు అప్పగించారు.
## తప్పిపోయిన మహిళకు,అండగాఇబ్రహీంపట్నం, ట్రాఫిక్ సిబ్బంది.




**(మైలవరం) జనవరి 21: జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ కృష్ణ, ఎస్ఐ, లక్ష్మణ్ ,లకు పలువురు అభినందనలు .తప్పిపోయిన మహిళకు ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిబ్బంది ఆశ్రమిచ్చారు. రెండు రోజుల పాటు ఆమె అన్నీ సదుపాయాలు కల్పించారు. ఆమె అడ్రస్ తెలుసుకొని బందువులకు అప్పజేప్పరు. మహిళ పట్ల జాగ్రత్తలు తీసుకోని బంధువులకు అప్పజెప్పిన ట్రాఫిక్ సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణ్ కు పలువురు అభినందనలు తెలిపారు. రాజధాని ప్రాంతంలో పనుల కోసం వచ్చిన తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ కు చెందిన శ్యారనంద, రేణుక దేవి వచ్చారు. మంగళగిరి మండలం కృష్ణాయపాలెం ప్రాంతంలో పనులు చేస్తున్న సమయంలో ఆమెతో కలిసి పని చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ వాటర్ కోసం వెళ్లిన సమయంలో ఆమె తప్పిపోయింది. దీని పై మంగళగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. దారి తెలియక ఆమె ఇబ్రహీంపట్నం చేరుకుంది. అటుఇటు తిరుగుతున్న సమయంలో రేణుకదేవినీ ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. తప్పిపోయినట్లు ఆమె చెప్పడంతో ట్రాఫిక్ సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్ లు, ఆమెకు ఆశ్రమిచ్చారు. అన్నీ సౌకర్యాలు కల్పించారు. బంధువుల వివరాలు తెలుసుకొని వారికీ సమాచారం ఇచ్చారు. బుధవారం సాయంత్రం బంధువులు రావడంతో రేణుక దేవి నీ భర్త, బంధువులకు అప్పజెప్పారు. ట్రాఫిక్ సీఐ కృష్ణ, ఎస్ ఐ లక్ష్మణ్లకు బంధువులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

## వీరవల్లి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన కృష్ణాజిల్లా డివైఈవో




**హనుమాన్ జంక్షన్:జనవరి 21**
**జనసముద్రం ప్రతినిధి సురేష్**
బాపులపాడు మండలం, వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులను కలిసి మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఏ విధంగా సన్నద్ధంఅవ్వాలో కొన్ని సూచనలు సలహాలు ఇచ్చిన కృష్ణాజిల్లా డివైఈవో ఈ సందర్భంగా అయన విద్యార్థులు సమయాన్ని వృధా చేయవద్దని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకొని మీరందరూ పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నిర్మలాను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. అభినందించారు.
ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి కొమ్ము విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నిర్మల, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల మరణాలకు చంద్రబాబు సర్కారుదే బాధ్యత:భారత్ ఆదివాసీ పార్టీ



**జనసముద్రం న్యూస్,జనవరి తేది 20**
అల్లూరి జిల్లా పాడేరు ఉద్యోగుల మరణాలకు చంద్రబాబు సర్కారుదే బాధ్యత అని కొయ్యూరు తహసీల్దార్ ఎస్ఎల్ వి ప్రసాద్ హఠన్మరణాన్ని ఉద్దేశించి భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తీవ్ర ఆవేదనతో అన్నారు.కొయ్యూరు మండల తహసీల్దార్ ఎస్ఎల్ వి ప్రసాద్ ఏజెన్సీకి సుపరిచితుడని, చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండల తహసీల్దార్ గా పనిచేసారని, వ్యక్తిగతంగా సౌమ్యుడు. విధి నిర్వహణలో భాగంగా కలెక్టర్ విసికి హాజరైన తహసీల్దార్ కు గుండె పోటు రావడం, వెంటనే హస్పటల్ కు తీసికెళ్ళినప్పటికి హటన్మరణం పొందడం బాధకరం. చంద్రబాబు ప్రభుత్వం బాగా పనిచేస్తుందని గొప్పలు చెప్పుకోవడానికి ఉద్యోగుల మీద ఒత్తిడి పెంచడం జరుగుతుందని,ఉద్యోగులను కనీస గౌరవం ఇవ్వడంలేదని,కలెక్టర్స్ కాన్ఫిరెన్స్ లో చూస్తున్నామని,కలెక్టర్ లకే సరైనా గౌరవం లేదని, చంద్రబాబు పని రాక్షసే కావొచ్చు కానీ ఉద్యోగులను తన రాక్షసత్వంతో హింసించకూడదని, ఉద్యోగ సంఘాలు కూడా చెప్పాలని,ఒత్తిడి కారణంగా ఉద్యోగులు ఎప్పుడు ఉద్యోగం నుండి శేషజీవితంలోకి వెళ్దామా అని ఆలోచిస్తున్నారని, శేష జీవితం(రిటైర్మెంట్ )లోకి వెళ్లిన వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని, అదో రకమైన ఒత్తిడని, చివరకు ఉద్యోగులకు ఇచ్చే బహుమానం బిపి, సుగుర్ లని, ఉద్యోగ సంఘాలు చంద్రబాబు మీద ఒత్తిడి తీసుకొచ్చి తమ మీద ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు.

## బిజెపిలో యువతకు పెద్దపీట -నితిన్ నవీన్ కు బిజెపి అధ్యక్ష పగ్గాలు
## -బి జే పి మండల శాఖ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 21:**
45 సంవత్సరాల యువ నాయకుడు నితిన్ నబిన్ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని చేపట్టడం బిజెపిపార్టీ యువతకు ఇస్తున్న ప్రాధాన్యతకు, భాజపా సిద్ధాంతానికి స్పష్టమైన నిదర్శనమని ఒంటిమిట్ట మండల శాఖ భాజపా అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ పార్టీకి సంబంధించి తాను ఒక కార్యకర్తను మాత్రమేనని, పార్టీ వ్యవహారాల్లో నూతన జాతీయ అధ్యక్షుడు తనకు కూడా బాస్ అని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొనడం భారతీయ జనతా పార్టీలో సీనియర్ నాయకులు సైతం యువతకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో తెలియజేస్తోందన్నారు. ఇది భాజపా అంతర్గత ప్రజాస్వామ్యానికి, నాయకత్వ విలువలకు అద్దం పడుతోందని చెప్పారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసంతో భాజపా ఎప్పటినుంచో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తోందని భాను ప్రకాష్ రాజు వివరించారు. నితిన్ నబిన్ వంటి అనుభవం, ఉత్సాహం కలిగిన నాయకుడిని జాతీయ స్థాయి బాధ్యతలకు ఎంపిక చేయడం పార్టీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సంఘటనా సామర్థ్యం, ప్రజలతో అనుసంధానం, జాతీయ ఆలోచనలతో ముందుకు సాగే నాయకత్వం నితిన్ నబిన్కు ఉన్నదని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిణామం దేశవ్యాప్తంగా యువతకు ప్రేరణగా నిలుస్తుందని, ప్రతిభకుకృషికి భాజపా ఎల్లప్పుడూ పట్టం కడుతుందనే విషయాన్ని మరోసారి రుజువు చేసిందన్నారు. నితిన్ నబిన్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడంపై ఒంటిమిట్ట మండల భాజపా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కారంపూడి పట్టణ నూతన సిఐ ని కలిసిన మాచర్ల టిడిపి నాయకులు







**జనసముద్రంన్యూస్,కారంపూడి,జనవరి 21;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) గా బాధ్యతలు చేపట్టిన శరత్ బాబు ని మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి పలువురు టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## అణగారిన వర్గాలకు అలుపెరుగని సేవలందించాలి..!
## దాసు ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల , జనవరి 21:**
అణగారిని వర్గాలకు ఎస్సీ కమిషన్ అలుపెరుగని సేవలు అందించాలని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. బుధవారం విజయవాడలోని ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఎస్సీ కమిషన్ మెంబర్ గా మేకల దాసు ప్రమాణస్వీకారోత్సవం అతిరథ మహారథుల సమక్షంలో వేడుకగా జారిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దాసు ను ఘనంగా సన్మానించి, అనంతరం ఏర్పాటు చేసిన వేదిక పై ఆయన మాట్లాడారు. వైసీపీ హయాంలో దళితులపై జరిగిన దమనకాండను పూర్తిస్థాయిలో విచారించి, బాధితులకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు. పిన్నెల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన తగాదాకు వైసీపీ రాజకీయ రంగు పులమడాన్ని ఆయన ఖండించారు. ఎస్సీ కమిషన్ పదవులకు వన్నెతెచ్చేలా ప్రజలకు సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. మేకల దాసు ప్రమాణ స్వీకారోత్సవంలో మాచర్ల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.